


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 28 | ఏప్రిల్ | 2026 | పేజీలు: 08


# బాలల భద్రతకు రక్షణ

### డ్రగ్స్ కట్టడికి పటిష్ట చర్యలు

### కలెక్టర్ చంద్ర శేఖర్




**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 27 నుండి మే 2 వరకు నిర్వహించనున్న “బాలల భద్రత రక్షణ మరియు మత్తు పదార్థాలకు నో చెప్పండి” సంక్షేమ వారోత్సవం పై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ..మిగతా 2లో

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఖుష్బూ

### ప్రజావాణిలో 102 దరఖాస్తుల స్వీకరణ



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ప్రజావాణిలో అర్జిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియతో కలిసి ఆర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం ..మిగతా 2లో



# లారీల కొరత ఉండొద్దు

## అన్నదాతల సంక్షేమమే లక్ష్యం

### మంత్రి జూపల్లి

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న పంటను తరలించేందుకు లారీల కొరత ఉందని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి జూపల్లి మార్క్‌ఫెడ్ డీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. మొక్కజొన్న కొనుగోలు చేసిన వెంటనే రవాణా జరిగేలా చూడాలని, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చిన వెంటనే తూకం వేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ..మిగతా 2లో



# నీట్ పర్యవేక్షణ కట్టుదిట్టం

### నీట్ (యూజీ)-2026 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** జిల్లాలో నిర్వహించనున్న నీట్ (యూజీ)–2026 ప్రవేశ పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమన్వయ ..మిగతా 2లో



2

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్ష

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

## లారీల కొరత ఉండొద్దు



**మొదటి పేజీ తరువాయి...**

స్పష్టం చేశారు. రైతులు తమ పంటను నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం, నాణ్యత ప్రమాణాలతో కేంద్రాలకు తీసుకురావాలని మంత్రి సూచించారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పెద్దకొత్తపల్లిలో కేంద్రం ఏర్పాటుతో పరిసర గ్రామాల రైతులకు రవాణా ఖర్చులు తగ్గి, సమయం ఆదా అవుతుందని, దళారుల బెడద లేకుండా రైతులకు మెరుగైన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, పీఏసీఎస్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## నీట్ పర్యవేక్షణ కట్టుదిట్టం



**మొదటి పేజీ తరువాయి...**

కమిటీ సమావేశం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 3వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 2,772 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, ఇందుకోసం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులను ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియల దృష్ట్యా అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు పైన తప్పనిసరిగా ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అతికించుకోవాలని, అదనంగా మరో పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు తాజా ఫోటో ఉన్న ఐడీ ప్రూఫ్‌ను వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పర్సులు, వాచ్‌లు, బెల్ట్‌లు, చైన్స్, ఇయర్ రింగ్స్, బ్యాంగిల్స్, రింగ్ తదితర ఆభరణాలు వంటి వస్తువులు అనుమతించబడవని స్పష్టం చేశారు. అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, ప్రశ్నాపత్రాల రవాణా మరియు పరీక్ష అనంతరం జవాబు పత్రాల భద్రత కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు.

పరీక్షా రోజున విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలు ఉండేలా చూడాలని తెలిపారు. ఈ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, సంబంధిత శాఖల అధికారులు, సెంటర్ సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, డీఎంహెచ్ఓ, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, ఆర్టీసీ, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల భద్రతకు రక్షణ

**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో సమీక్షిస్తూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ వారం పైన పేర్కొన్న అంశంపై వారోత్సవాలను నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మండల స్థాయిలో ఈ కార్యక్రమాలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, జిల్లా అధికారులందరూ పాల్గొనాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ , బాలల పరిరక్షణ కమిటీ, పోలీస్, విద్యా శాఖల ఆధ్వర్యంలో

ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, మత్తు పదార్థాలపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి విద్యార్థులకు సమాచారం చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇందులో భాగంగానే జిల్లా ప్రభుత్వ



ప్రధాన ఆసుపత్రిలో ఈ వారంలో మత్తు పదార్థాల డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ ను ఆదేశించారు. వచ్చే నెల నుండి పూర్తిస్థాయిలో అన్ని శాఖలు ఫైళ్లను ఈ- ఆఫీస్ ద్వారానే పంపించాలని చెప్పారు.

జనగణనలో భాగంగా ప్రతి ఒక్కరు స్వీయ జన గణనను వెంటనే పూర్తి చేయాలని ,ఈ విషయంపై అందరికి అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 28న జిల్లాకు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ రానున్నందున జిల్లా అధికారులందరూ వారి వారి కార్యాలయాలకు సంబంధించిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, రిజిస్టర్లు అన్నింటినీ సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పూర్తయిన చోట గృహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు.ప్రజావాణి ద్వారా స్వీకరించిన పిర్యాదులన్నీ తక్షణమే పరిష్కరించాలని, ఈ అంశానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తున్నదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పుడి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు జీవో జారీ చేసినందున జిల్లాలో బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, అందువల్ల ఆయా శాఖల వారీగా ఖాళీలను ఈ నెల 30లోగా జిల్లా క్రీడలు, మరియు యువజన సర్వీసుల శాఖ అధికారికి పంపించాలని ఆదేశించారు. అలాగే జిల్లా అధికారులందరూ క్షేత్రస్థాయి పర్యటనకు సంబంధించిన టూర్ డైరీలను శనివారంలోగా సమర్పించాలని ఆదేశించారు. కాగా ఈ సోమవారం( 58) ఫిర్యాదులు, ఇతర శాఖలకు (39 )ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లాకు నూతనంగా కేటాయించిన ట్రైనీ ఐఏఎస్ అసిస్టెంట్ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. అధికారులను నిర్దేశిస్తూ, ప్రజా వాణి లో వచ్చిన దరఖాస్తులను అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుగు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖ, జిల్లా సంక్షేమం, భూ-సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, బ్యాంకింగ్, పోలీస్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 102 వినతులను అధికారులు నమోదు చేసుకున్నారు.

ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు బాలల భద్రత,డ్రగ్స్ నిరోధంపై విస్తృత కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా అధికారులతో సమావేశమై, ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు బాలల భద్రత, డ్రగ్స్ నిరోధం పై విస్తృత కార్యక్రమాలు చేపట్టాలనీ తెలిపారు. దీనికి సంబంధించి అన్ని గ్రామాలలో ఆంగన్‌వాడీ సిబ్బందిని భాగస్వామ్యం చేయాలని, పిల్ల భద్రత అలాగే మాదక ద్రవ్యాల నివారణ పై విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలను చేయాలని సూచించారు. కార్యక్రమాలకు సంబంధించి బ్యానర్లు ఏర్పాటు చేసి, గ్రామ, మండల, నియోజక వర్గాల ప్రజాప్రతినిధులను ఆహ్వానించి విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.



అలాగే, మే 4 నుండి మే 9 వరకు వ్యవసాయ శాఖ ద్వారా రైతు వారోత్సవం నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ అవగాహన వారంలో చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి అన్ని శాఖల అధికారులు రోజువారీ షెడ్యూల్‌ను సవివరంగా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమాలకు సర్పంచ్ లను, ఎమ్మెల్యేలను, ఇతర ప్రజా ఆహ్వానించాలని వారికి కూడా అవగాహన కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలని అన్నారు.

### మే 2 న నియోజక వర్గ సమావేశాలు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మూడోవ దశ మే 2 న నియోజకవర్గ స్థాయి కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఆయా నియోజక వర్గాలలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో సిద్ధంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించి సమావేశాలు నిర్వహించాలని అన్నారు.

ప్రతి నియోజకవర్గానికి నియమించబడిన ప్రత్యేక అధికారులు సంబంధిత మండల అధికారులతో సమన్వయం చేసుకుని, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సమావేశాలు నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. జనాభా గణనకు సంబంధించిన తొలిదశ స్వీయ గణన ప్రక్రియలో భాగంగా, జిల్లా అధికారులు తమ వివరాలను మే 10 లోపు సెన్సస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వీయ గణన చేస్తున్నప్పుడు సెల్ఫీ తీసుకుని వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయడం ద్వారా, ఇతర అధికారులు, ఉద్యోగులు , ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు.

ఏప్రిల్ 28న కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు ఉదయం 10 గంటలకు హాజరై, జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదికలతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్లో జిల్లా సంక్షేమ శాఖ ద్వారా బాలల భద్రత, మత్తు పదార్థాల నిరోధం పై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జెఎల్ బి హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి రామ్ రెడ్డి, ఆర్ డిఓ నవీన్, జెడ్.పి సి.ఈ.ఓ,ఇన్‌చార్జ్ డి.పి.ఓ వెంకట్ రెడ్డి, డి ఆర్.డి ఓ నరసింహులు, వివిధ శాఖ జిల్లా అధికారులు, అర్జిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్ష

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** హిమాయత్ నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీలు నగేష్, గడ్డం వంశీ, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, పాయల శంకర్, వెడ్మ బొజ్జు, పాల్వాయి హరీశ్ బాబు పాల్గొన్నారు.

అధికారుల తరఫున రెవిన్యూ శాఖ స్పెషల్ సెక్రటరీ లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత, నిర్మల్ కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తో పాటు ఇతర అధికారులు హాజరయ్యారు. సమావేశంలో ఇళ్ల నిర్మాణ పనుల వేగం, నాణ్యత, లబ్ధిదారులకు ఇళ్లు అందించే



విధానం, ఎదురవుతున్న సమస్యలపై చర్చ జరిగింది. మంత్రులు అధికారులు సమన్వయంతో పనిచేసి, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# గాడి తప్పుతున్న వ్యవస్థలు

**తమకు ఎందుకులే, జీతాలు,మామూళ్లు వస్తే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్న అవినీతి ఉద్యోగులు**

**వరంగల్, అక్షిత బ్యూరో:** ఒకప్పుడు ప్రభుత్వం,వ్యవస్థలు సమాజంలో జరుగుతున్న అసమానతలు అన్యాయాలు అక్రమాలు అరికట్టి నష్టపోతున్న వారికి న్యాయం చేసేందుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకొని ఫిర్యాదుదారుల పట్ల సానుకూలత ప్రదర్శించే ఆనవాయితీ కనిపిస్తున్నట్లు ఉండేది. కానీ ఇప్పుడు కనుచూపుమేరలో కూడా బాధితుల పక్షాన నిలబడి సహాయం చేసేందుకు వ్యవస్థలు కృషి చేయడం లేదు పైగా ఆధిపత్యం చెలాయించే వారిదే సంపూర్ణ అధికారమన్నట్లు వ్యవస్థలు వ్యవస్థలను చట్టబద్ధం చేసే చట్టసభల ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు.

ప్రధానంగా వైద్యరంగం, రెవెన్యూ, పోలీస్, ఆర్టీవో, విద్యారంగం, ఏ రంగాన్ని చూసిన తమకు కేటాయించిన పనులు మినహాయించి వేరే ఏ ఇతర పనులు అప్పజెప్పిన వాటి పేరు చెప్పి కాలం గడిపేందుకు మాత్రమే వ్యవస్థలు కృషి చేస్తున్నాయి. మాకెందుకులే పనిచేసామా పై అధికారుల మెప్పు పొందామా అన్నట్లుగా వ్యవహరిస్తున్న వారిని మాత్రమే వ్యవస్థలు గుర్తిస్తున్నాయి. దీన్ని సాకుగా చూపి ఆయా శాఖల ఉద్యోగులు పై అధికారుల మెప్పు కోసం మాత్రమే కృషి చేస్తూ న్యాయం, సేవలు అందించవలసిన బాధితులకు ఏం మాత్రం న్యాయం చేయకుండా తమ హక్కుల కోసం మాత్రమే పోరాటాలు చేస్తూ ప్రభుత్వాలను ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకుంటూ సంఘటితంగా లేని అన్యాయానికి గురవుతున్న పేద వర్గాలను పట్టించుకోవడంలో సంఘటితంగా ఉన్న ప్రభుత్వ వ్యవస్థలు పట్టించుకోవడంలేదనేది జగమెరిగిన సత్యం వారిని వారించే శక్తి సామర్థ్యాలు పాలకవర్గానికి ఎప్పుడూ ఉండవు ఎందుకంటే పాలనలో వీరి భాగస్వామ్యం మద్దతు




అధికార ప్రభుత్వాలకు అవసరం కాబట్టి క్షేత్రస్థాయిలో ప్రజలు ఏ స్థాయిలో సమస్యల్లో ఉన్న ప్రభుత్వపరంగా అధికారులను కాపాడుకుంటూ వారికి బాసటగా వెన్నుదన్నుగా ఉంటూ ఇప్పటికీ సంఘటితం గాని సామాన్య ఓటరుకు ఎప్పుడు మొండి చేయొచ్చు చూపిస్తున్నారు.

ఇటీవల వైద్యరంగంలి పూర్తిగా పాతాళానికి తొక్కబడింది ప్రభుత్వ వైద్యులుగా చలామనవుతున్న వైద్యులందరూ ప్రైవేట్ ప్రాక్టీస్ మొదలుపెట్టి ప్రభుత్వంలో లక్షణాలు జీతాలు తీసుకుంటూ ప్రైవేట్ ప్రాక్టీస్ ఓపెన్ చేసి నామమాత్రంగా హాజరు వేసుకుంటూ విద్యార్థుల చేత వైద్యం చేయిస్తూ కేవలం హాజరు కోసం మాత్రమే వస్తూ తమనెవరో ఏమీ అనకుండా ఆయా సంఘాల్లో నాయకులుగా చలామణి అవుతున్నారు. ఇబ్బడి ముబ్బడిగా పిలుస్తున్న ప్రయాగ్నస్టిక్ సెంటర్ల కమిషన్ల కక్కుర్తి పడి అనవసరకు పరీక్షలు రాస్తున్న వైద్యులు, ఎక్కువ పర్సంటేజీలిచ్చే ఫార్మసీ మందులు సూచిస్తున్న కార్పొరేట్ వైద్యులు విరసి పేదవాడి బతుకు డ్యూటీ చేస్తున్న వైద్యో, నారాయణ హరి.

ఆర్టీవోలి కార్యాలయాన్ని చూస్తే కనుచూపుమేరలో కూడా ఎక్కడా నిజాయితీ కనిపించదు ఏ స్థాయి అధికారులు మందలించిన డబ్బులు ఇస్తేనే సేవలు లభిస్తాయి అనేది జగమెరిగిన సత్యం ఏ స్థాయిలో ఉంది మీరు అవినీతి అంటే అపరిచితుడు ఫోన్ ద్వారా బెదిరించిన భయపడిపోయి లక్షలు లంచాలు ఇచ్చే స్థాయికి ఆర్టీవో అధికారులు ఎదిగినారు. ఈ స్థాయిలో అవినీతి వేలుసుకుపోయింది. దీనిని సరి చేయవలసిన ఉన్నతశ్రేణి అధికారులు సైతం వారిని కాపాడుకుంటూ బాధితులకు న్యాయం చేయడంలో విఫలమైతున్నారు.

రెవెన్యూ వ్యవస్థలి రాష్ట్రానికి దేశానికి డబ్బు సమకూర్చే మద్యం తర్వాత అతిపెద్ద వ్యవస్థ రెవెన్యూ, ఈ వ్యవస్థలో నిజాలతో నిజాయితీతో సంబంధం ఉండదు, న్యాయము చట్టము అనేటివి వారికి ఎప్పుడు పడితే అప్పుడు మార్చుకునే దుస్తుల వంటివి. దీనికి నిదర్శనం ఇటీవల రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఇబ్బడి ముబ్బడిగా జరుగుతున్న రిజిస్ట్రేషన్లు లెక్కలు లేని అనేక చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తూ పట్టుబడుతున్న సబ్ రిజిస్ట్రార్లు డబ్బులు ఇస్తే ఏ భూమైన రిజిస్ట్రేషన్ కు అనుకూలమనేది వారి వాదన.

ఇంకా అనేక ప్రభుత్వ వ్యవస్థలు స్థానిక సంస్థలు ప్రజలకు సేవ చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. కేవలం కొలువులంటే తమను తమ కుటుంబాన్ని కాపాడుకోవడానికి మాత్రమే తామంచుకున్న సాధనంగా మలుచుకున్నారు. కానీ పేద ప్రజలు తాము ఖర్చు చేస్తున్న పైసా పైసా ప్రభుత్వానికి పనులుగా చెల్లించి ప్రభుత్వాలను ఉద్యోగులను పోషిస్తున్నారని విషయాన్ని పూర్తిగా మర్చిపోయి ప్రభుత్వాలకు సేవకులుగా అధికార పార్టీలకు బంట్రోతులుగా పనిచేస్తున్నారు. పాలకులు, ఉద్యోగులు ఏకమై తమను పోషిస్తున్న సామాన్య ప్రజలను మోసం చేయడంలో ఎప్పుడూ ముందు వరుసలో ఉంటున్నారు. ఇటువంటి వ్యవస్థ మారి ప్రతి సామాన్యునికి న్యాయం జరిగి ప్రభుత్వ సేవలు అందేలా వ్యవస్థలను మార్చవలసిన బాధ్యత వారిని ఎన్నుకునే ప్రజలతో పాటు వ్యవస్థలను గాడిలో పెట్టవలసిన న్యాయస్థానాలు చట్టసభలపై ఉందనే విషయాన్ని గుర్తించాలని కోరుకుందాం.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పుట్టినరోజు సందర్భంగా హాస్పటల్లో రోగులకు పండ్లు పంపిణీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు పుట్టినరోజు వేడుకలు బీజేపీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నేలకొండపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మంగళ డాక్టర్ రాజేష్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మైనార్టీ మోర్చా స్టేట్ ఈసి మెంబెర్ షేక్ షరీఫ్ ఉద్దిన్ మండల ప్రధానకార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు మండల



సీనియర్ నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం బీజేపీ మండల ఉపాధ్యక్షులు కొండా హర్షవర్ధన్ యూవ మోర్చా మండల అధ్యక్షులు తంగేళ్ల సతీష్ బీజేపీ మండల నాయకులు గెల్లా చక్రపాణి అల్లు కృషరావు దళిత మోర్చా మండల నాయకులు కొదమగుండ్ల స్వామిదాస్ దేశబోయిన వేణు కందరబోయిన గోపి మహిళా మోర్చా మండల నాయకులు కొదమగుండ్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి

**కాజిపేట్, అక్షిత న్యూస్ :** హిందువులు అత్యంత పవిత్రంగా పూజించే గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని గోవర్ధనగిరి గోశాల అధ్యక్షులు చిగురుపాటి వెంకటేశ్వర్లు అన్నారు. గో ఆరాధన దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రణయ్ కుమార్ కు వినతి పత్రాలు అందజేసి, వారి ద్వారా రాష్ట్రపతి , ప్రధానమంత్రి, గవర్నర్ ముఖ్యమంత్రికి గో ప్రేమికులు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని, గోహత్య నిషేధ చట్టాన్ని అమలు



చేయాలని డిమాండ్ చేశారు. గో సేవ కొరకు కేంద్ర చట్టం మరియు గో సేవా మంత్రిత్వ శాఖను, గో పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నార్లగిరి రామలింగం, కాయిత రాజ్ కుమార్ యాదవ్ , మేకల శ్రావణ్ యాదవ్, చాంద్ పాషా, శ్రీకాంత్, కళ్యాణ్, శ్రీనివాస్, సంతోష్ , గొ సేవా సమితి సభ్యులు రామానుజం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువునని గర్వించు హిందువుగా జీవించు

**కాషాయం జెండాలతో మారుమోగిన హిందూ సమ్మేళనం**

**కళ్లెం నవజీవన్ రెడ్డి**



**ఎల్బీనగర్ అక్షిత ప్రతినిధి:** హయత్ నగర్ మండల కార్యాలయ ఆవరణలో ( సర్దార్ వల్లభాయ్ పటేల్ గ్రౌండ్) ఘనంగా నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి హయత్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజ ఐక్యతతో ముందుకు సాగితేనే దేశం మరింత బలపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**ఎల్బీనగర్ అక్షిత ప్రతినిధి:** పెద్ద అంబర్ పేట్ కూడలిలో ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దండేము రామ్ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఎగరవేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రతి గ్రామం, పట్టణం, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో పార్టీ జెండాలను ఎగురవేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు పెద్ద అంబర్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద అంబర్ పేట్ కూడలిలో గులాబీ జెండా ఎగురవేయడం జరిగింది అన్నారు, ఈ సందర్భంగా, బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ మున్సిపల్ చైర్మన్ ఈదమ్మల్ల బలరాం, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ జెనరల్ సెక్రటరీ దామోదర్, తాజా మాజీ కౌన్సిలర్ అర్చన దామోదర్, తాజా మాజీ కౌన్సిలర్ పరశురామ్, మాజీ కౌన్సిలర్ దేసారం బాలకృష్ణ గౌడ్, గారికి మాజీ కౌన్సిలర్ భాస్కర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రావుల గోపాల్, సీనియర్ నాయకులు ఉద్యమకారులు పొగాకు నరసింహ, గోషికొండ రాజు, గిరిబాబు, పోలేపల్లి రాములు, బొర్రా అచ్యుత్, జోర్కే రాము, పండుగుల రాము, సౌండ్ శ్రీను, కాంటేకర్ రాహుల్, నవీన్, గడ్డం లింగయ్య, బిఆరెస్వీ నాయకులు అభినవ్ గౌడ్, సాయి చారి, పండుగుల సత్యనారాయణ, మొగుళ్ళ రాంరెడ్డి, గంజి శివ కుమార్, సన్నీ, కట్ట ప్రశాంత్ గౌడ్ (బన్నీ) తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టిఎస్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా కలెక్టర్ గా దివాకర టిఎస్ సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దివాకర టిఎస్ ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ పి శ్రీనివాస్ రెడ్డి డిఆర్ఓ పద్మశ్రీ ఆర్డీఓ శ్రీనివాస్ జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

## నీర్నెములలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ స్థాపన లక్ష్యాలు, ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ఆవుల నరేందర్, చిప్పలపల్లి రవీందర్, ఆవుల లక్ష్మి నారాయణ, జెట్టి శివ ప్రసాద్, ఆవుల శ్రీధర్, పరమేష్, యాదయ్య, ఉపేందర్, బాలు, మని తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ముసుగులో కమిషన్ల దందా!

### చౌటుప్పల్ బంగారుగడ్డలో ఆర్పీ అరాచకం

### లోన్‌కు రూ.1000 'కట్' తప్పనిసరి...?



**ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో:** నిరుపేద మహిళలకు ఆర్థికంగా అండగా నిలవాల్సిన మహిళా సంఘాలు, ఇప్పుడు కొందరి చేతుల్లో 'కమిషన్ల కేంద్రాలుగా' మారుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు అందించాల్సిన బాధ్యతలో ఉన్న రిసోర్స్ పర్సన్ (ఆర్పీ) తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని సభ్యుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటన చౌటుప్పల్ పరిధిలో కలకలం రేపుతోంది. బంగారుగడ్డ ప్రాంతానికి చెందిన మహిళా సంఘాలకు బ్యాంకు లోన్లు ఇప్పించే క్రమంలో ఆర్పీ శోభ బహిరంగంగానే ఒక్కో సభ్యురాలి నుంచి రూ.1000 చొప్పున 'కమిషన్' వసూలు చేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. లోన్ ప్రాసెస్ చేయాలన్నా, సంతకాలు పెట్టాలన్నా డబ్బులు తప్పనిసరి చేస్తున్నారని వారు వాపోతున్నారు.ఇప్పటికే అప్పుల భారంతో బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న తమపై ఈ అదనపు భారం మోపడం అన్యాయమని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేస్తే భవిష్యత్తులో లోన్లు రాకుండా చేస్తారనే భయంతో చాలామంది మౌనం వహిస్తున్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను కొందరు స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, మహిళా సంఘాల్లో జరుగుతున్న ఈ 'కమిషన్ల' దందాపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి వ్యాసరచనలో రామన్నపేట విద్యార్థిని ప్రతిభ

### ద్వితీయ స్థానం సాధించిన అక్షయ



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థిని వై. అక్షయ రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి ప్రతిభ చాటింది. యు అండ్ మీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఆమె విజయం సాధించింది.హైదరాబాద్‌లో నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో కళాశాల విద్యా కమిషనర్ దేవసేన చేతుల మీదుగా అక్షయ పురస్కారం స్వీకరించింది.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖాన్ మాట్లాడుతూ... రాష్ట్రస్థాయిలో విజేతగా నిలవడం ఆనందించదగ్గ విషయమని, కళాశాలకు గర్వకారణమని తెలిపారు.అక్షయ సాధించిన విజయంపై అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# పిల్లల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

### కలెక్టర్ సత్య శారదా పిలుపు



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజా పాలన -- ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 5 వ థీమ్ ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహించే కార్యక్రమం లో భాగంగా వరంగల్ ఐఎంఈ హాల్లో నిర్వహించిన మొదటి రోజు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ.. పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం యువతపై ప్రతికూల ప్రభావం చూపుతోందని, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ గృహాలలోని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి ఆరోగ్యశ్రీ కార్డులను, స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై నిత్యం పర్యవేక్షణ కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ బాలల రక్షణకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనం కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి డిడబ్ల్యుఓ రాజమణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిబిసిడిఓ పుష్పలత, డిఎంహెచ్వో సాంబశివరావు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## పెట్రోల్ ఒకచోట.. డీజిల్ మరోచోట..!

### వలిగొండలో అస్త వ్యస్తంగా ఇంధన సరఫరా

### బంకుల చుట్టూ వాహన దారుల ప్రదక్షిణలు

### పట్టించుకోని పౌరసర ఫరాల శాఖ అధికారులు



**వలిగొండ /అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలో ఇంధన సరఫరా వ్యవస్థ పట్ట తప్పింది. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఇంధన సంక్షోభం విచిత్ర మలుపులు తిరుగుతుండ టంతో వాహనదారులు తీవ్ర ఇబ్బదులు పడుతున్నారు. మండలంలోని కొన్ని బంకుల్లో కేవలం పెట్రోల్ మాత్రమే దొరుకుతుండగా, మరికొన్ని చోట్ల కేవలం డీజిల్ మాత్రమే విక్రయి స్తున్నారు. దీంతో అవసరమైన ఇంధ నం కోసం వినియోగదారులు ఒక బంకు నుంచి మరో బంకుకు కిలోమీ టర్ల మేర చక్కర్లు కొట్టాల్సి వస్తోంది. పెట్రోల్ కోసం బంకుకు వెళ్తే.. "డీజిల్ మాత్రమే ఉంది" అని, డీజిల్ కావాలని వెళ్తే "పెట్రోల్ మాత్రమే ఉంది" అని బోర్డులు కనిపిస్తుండటంతో వాహనదారులు విస్మయానికి గురవుతున్నారు. మండుతున్న ఎండలో ఇంధనం కోసం బంకుల చుట్టూ తిర గలేక, గంటల తరబడి క్యూల్లో వేచి ఉండలేక సామాన్యులు విలవిలలాడు తున్నారు. సరఫరా వ్యవస్థలో సమన్వయం లోపించడం, పౌరసరఫరాల శాఖ అధికారుల పర్యవేక్షణ కరువవ్వడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**సమయం వృథా.. జనం బేజారు..**

ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు తమ గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేక అవస్థలు పడుతున్నారు. అత్య వసర పనులపై వెళ్లే వారు సైతం ఇంధనం కోసం అల్లాడుతున్నారు.. "ఒక బంకులో ఒకటే ఇంధనం ఉండటం ఏమిటి? ఇలాంటి నిర్వహణ వల్ల ప్రజల సమయం. డబ్బు వృథా అవుతున్నాయి" అని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి సరఫరాను గాడిలో పెట్టాలని, అన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ సమానంగా అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వలిగొండ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి...

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి...

### "తహసిల్దార్ కార్యాలయ ముట్టడి సందర్భంగా సిపిఎం డిమాండ్...



**వలిగొండ/ అక్షిత న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి, మరియు వితంతువులకు వికలాంగులకు నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, ఇందిరమ్మ రెండో విడత ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటిస్తూ రాజకీయాలకు తావు లేకుండా గ్రామ సభల ద్వారానే గుర్తించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం రోజున వలిగొండ తహసిల్దార్ కార్యాలయం ముట్టడిని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో 57 సంవత్సరాలు నిండిన వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు 6000 రూపాయలు ఇస్తామని, కుటుంబంలో భార్యాభర్తలకు తేడా లేకుండా ఇస్తామని ప్రకటించి వారు అధికారంలోకి వచ్చి 29 నెలలు గడుస్తున్న నేటికీ హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు.అనంతరం స్థానిక డిప్యూటీ తహసిల్దార్, మరియు ఎంపీడీవోలకు దరఖాస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కల్యారి రామచందర్, చీర్క శ్రీశైలం రెడ్డి, దుబ్బ లింగం,కవిడే సురేష్, రాధారపు మల్లేశం, మారబోయిన నరసింహ వ డ్డేమాన్ మారబోయిన ముత్యాలు వరికుప్పల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు - రాజకీయ నాయకులు సమాజ శ్రేయస్సు కోసం

# కలిసి పనిచేయాలి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మహబూబ్ నగర్ నగరంలో క్రౌన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు, రాజకీయ నాయకులు వేర్వేరు కాదని, ఇద్దరూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పక్కపక్కనే ప్రయాణిస్తారని తెలిపారు. జర్నలిస్టులను తన కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని, వారు సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తారని అన్నారు. "చేస్తున్న సహాయాన్ని వక్రీకరించి చూడకండి" అని కోరిన ఆయన, మంచి పనులను ప్రజలకు చేరవేయడం




జర్నలిస్టుల బాధ్యత అని, తప్పులు జరిగితే వాటిని సరిదిద్దే బాధ్యత కూడా వారిదేనని పేర్కొన్నారు. "మీ కలానికి ముగింపు లేదు... రాజకీయాలు శాశ్వతం కాదు" అంటూ జర్నలిస్టుల పాత్ర ప్రాముఖ్యతను వివరించారు. పాలమూర్ ప్రాంతం ప్రశాంతంగా ఉండేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే, ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, గుంపుగా కాకుండా ఒంటరిగా ప్రజాసేవ కోసం అడుగులు వేస్తున్నానని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందుతున్న గర్భిణీ స్త్రీలకు "యెన్నం హెల్త్ కిట్లు" పంపిణీ చేస్తున్నామని, ఇప్పటివరకు 850 కిట్లు అందించామని తెలిపారు. అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా వారికి ఉచిత వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం ప్రింటర్లు, కంప్యూటర్లు అందించనున్నట్లు ప్రకటించారు.

జర్నలిస్టులు, రాజకీయ నాయకులు తమ బాధ్యతలను మరిస్తే సమాజానికి నష్టం జరుగుతుందని హెచ్చరించారు. సమాజంలో విలువలు కాపాడేందుకు అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. విద్యార్థుల అభివృద్ధి కోసం 20 వేల మంది విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ఏటీసీ సెంటర్‌లో నూతన సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అందరూ కలిసి పనిచేస్తేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, బెక్కెం జనార్ధన్, మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ చారి, కార్యదర్శి నరేందర్ గౌడ్, కోశాధికారి పల్లెమోని యాదయ్య , సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారం,రాములన్న అండతో

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభం

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామం లో శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరు అయిన 10లక్షల రూపాయల నిధులతో గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు ఆధ్వర్యంలో సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. గ్రామానికి అధిక మొత్తంలో నిధులు తెచ్చిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు రాములు కు నిధులు ఇచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎముక రవి,పంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



ముచ్చర్ల శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు తాడెం మౌనిక మల్లయ్య,గుమ్మకొండ నాగమణి మహేందర్,డొక్కు చెన్నమ్మ జంగయ్య, దేవాలయ వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాప మల్లయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు గుమ్మకొండ బాల్ జంగయ్య,కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య,నాయకులు మొక్కాల బాల్ జంగయ్య, గుమ్మకొండ రాజు,జమ్ముల సైదులు,కూన కోటేష్, డీలర్ రాములు, పెరుమాళ్ళ జంగయ్య లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# రామన్నపేటలో సమస్యల పరిష్కారానికి వినతి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నాయకులు గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ అనురాధకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ... 619 సర్వే నంబర్ల పరిధిలోని లోతుకుంట భూమి అక్రమ కబ్జాకు గురవుతోందని ఆరోపించారు. సిమెంట్ ఇటుక తయారీ పేరుతో ఆక్రమణలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భూమిని సర్వే చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్



చేశారు.అలాగే 7వ వార్డులో అసంపూర్తిగాఉన్న మోరీలను పూర్తి చేయాలని, 14వ వార్డులో కోర్టు కాలనీ నుంచి పెద్ద మోరీ వరకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని కోరారు. అమ్మనబోలు రూట్‌లో మోకాళ్ల సోమయ్య ఇంటి వద్ద ప్రమాదకరంగా ఉన్న మోరీని సరిచేయాలని, సకరికుంట నుంచి ఆసుపత్రి వరకు వరద కాలువ నిర్మించాలని తెలిపారు. 12వ వార్డులో పద్మశాలి కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని, మాజీ సర్పంచి మొగులయ్య ఇంటి వద్ద అసంపూర్తిగా ఉన్న మోరీని పునరుద్ధరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పల్లె సత్యం, వెంకట్ రెడ్డి, బావద్లపెల్లి సత్యం, గంజి అశోక్, బొల్ల వెంకటేశ్వర్లు, రాసాల రమేశ్, నకిరేకంటి సురేశ్, మునుకుంట్ల రాణి, కుందూరు వెంకటేశ్వర్లు, గొరిగె మల్లేశం, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండల రైతులందరికి ముఖ్య విజ్ఞప్తి



**కల్వకుర్తి,అక్షిత ప్రతినిధి:** తలకొండ పల్లి మండలంలోని రైతులందరికీ విజ్ఞప్తి మన ప్రభుత్వంలి రైతుల కోసం అకాల వర్షల వల్ల వరి పండించే రైతులకు తీవ్రంగా నష్టం చేస్తోంది సరిగ్గా పచ్చిగా ఉన్న వడ్లను ఎండ బెట్టి క్రమంలో అకాల వర్షం కురిసి రైతులకు పంట తడుస్తుంది దానికి ప్రత్యామ్నాయంగా వడ్లు బాయిల్ మిషన్ ద్వారా ఎండబెట్టు కోవొచ్చు ఒక్క సారి దాదాపు 3 టన్నుల అంటే 30 క్వింటాళ్లు కేవలం 3 గంటల వ్యవధిలో 26 ఉన్న మ్యాచర్ 14 కి తెస్తుంది కనుక రైతులు ఇయొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి మన ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ లో అందుబాటులో ఉంది .

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం చారగొండ మండలం చంద్రయాన్ పల్లి గ్రామానికి చెందిన కందుకూరి మధు ఆర్థిక ఇబ్బందులతో చనిపోవడం జరిగింది. ఈ విషయం స్తానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకుల ద్వారా10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఏ చిన్న సమస్య వచ్చినా ఆదుకుంటామని రాబోయే రోజుల్లో పిల్లల చదువుల కోసం కూడా ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ ఆర్ యువసేన నాయకులు ముత్యాల రమేష్, జిల్లెల్ల 3 వార్డు సభ్యులు ముత్యాల నరేష్,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీను, ఉపాధ్యక్షులు రామస్వామి, మాజీ సర్పంచ్ అప్పల సత్తయ్య గౌడ్, బాలస్వామి గౌడ్, మల్లేష్, శ్రీను, వెంకయ్య, రవి కుమార్, రాకేష్, మహేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు అండగా ఉంటాం

**కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మహబూబ్ నగర్ చౌరస్తా నుండి శివాజీ చౌక్ వరకు రోడ్ వెడల్పులో భాగంగా చిరు వ్యాపారాలు కోల్పోతున్న వారికీ అండగా ఉంటామని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు. సోమవారం కల్వకుర్తి ప్రభుత్వ పాఠశాల ముందు ఏర్పాటు చేసిన చిన్న షాప్ లను వారు పరిశీలించారు షాప్ లకు పై వరకు గోడను ఏర్పాటు చేసి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సారథ్యంలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ శానావాజ్ ఖాన్,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు,కౌన్సిలర్ లు ఎజాస్,రాజేష్ కుమార్,మక్బుల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాయకులు రావుల చెన్న కేశవులు, పడకంటి వెంకటేష్ తదితరులు ఉన్నారు

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# శ్రీ చైతన్య కాలేజీలో భారీ దొంగతనం

## పాత నేరస్తుడు బొద్దుల యుగేందర్ అరెస్ట్

## పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** జల్సాలకు అలవాటు పడి, కష్టం లేకుండా డబ్బు సంపాదించాలనే దుర్బుద్ధితో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఒక పాత నేరస్తుడిని కరీంనగర్ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి దొంగిలించిన రూ. 5 లక్షల నగదు, సుమారు 10 గ్రాముల బంగారు గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె.సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దుర్షెడ్ గ్రామానికి చెందిన బొద్దుల యుగేందర్ (32) అనే వ్యక్తి గతంలోనూ పలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉండి, పీడీ యాక్ట్ కింద జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుండి వచ్చిన తర్వాత కూడా తన ప్రవర్తన మారని యుగేందర్, ఈ నెల 26వ తేదీ తెల్లవారుజామున మంకమ్మతోటలోని శ్రీ చైతన్య కాలేజీ ఆఫీసు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించాడు. బీరువాలో దాచి ఉంచిన రూ. 5 లక్షల నగదును, ఒక బంగారు చైన్ను దొంగిలించి తన ఇంటి వెనుక ఉన్న కట్టెల కుప్పలో దాచిపెట్టాడు. నమ్మదగిన సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి నేతృత్వంలోని బృందం నిందితుడిని దుర్షెడ్ లోని అతని నివాసం వద్ద అదుపులోకి తీసుకున్నారు.నిందితుడు చూపిన గుర్తింపు మేరకు పంచుల సమక్షంలో సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో చింతకుంట ఆంజనేయస్వామి గుడిలో హుండీ దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో అంగీకరించాడు. నేర ప్రవృత్తి గల వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంటుందని, దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.సకాలంలో నిందితుడిని పట్టుకుని సొత్తును రికవరీ చేసిన పోలీసు బృందాన్ని కరీంనగర్ సీపీ గౌష్ ఆలం అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత

## వారానికి మించి పెండింగ్ ఉంచొద్దు

## కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందువల్ల ప్రజావాణి దరఖాస్తులను వారానికి మించి పెండింగ్లో ఉంచొద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. 226 దరఖాస్తు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇప్పటికీ వారానికి మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నీ పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తులు ఎక్కువ మొత్తంలో పెండింగ్లో ఉన్న పలు శాఖలను గుర్తించి వెంటనే క్లియర్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు సంబంధిత శాఖకు బదిలీ కావడంలో ఆలస్యమైనా ప్రజావాణి ఆన్లైన్లో దరఖాస్తులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తుపై తీసుకున్న చర్య గురించి అర్జీదారునికి తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య ఎదురవకుండా చర్యలు చేపట్టాలి..!

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

## 50 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఇన్స్టాలేషన్ పనుల పరిశీలన

## శ్రీరంగాపూర్ సబ్ స్టేషన్ ను సందర్శించిన ఎమ్మెల్యే



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** వేసవిలో విద్యుత్ సమస్య ఎదురవకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలోని శ్రీరంగాపూర్ గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే సందర్శించారు. విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డి, స్థానిక విద్యుత్ శాఖ అధికారులతో పాటు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ స్థానిక నేత సయ్యద్ సాదిక్ తో కలసి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్ నాయక్, గోవర్ధన్ రెడ్డి తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీరంగాపూర్ సబ్స్టేషన్ పరిధిలో కరెంట్ సరఫరా లో అంతరాయాలు లేకుండా ఓవర్ లోడ్ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే ఇటీవలే విద్యుత్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ను కలుసుకొని సమస్యలు వివరించగా కొత్తగా 50 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరు అయ్యాయని ఇందులో భాగంగానే శ్రీరంగాపూర్ సబ్స్టేషన్ లో పవర్ ట్రాన్స్ఫార్మర్ ఇన్స్టాలేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ప్రజలనుండి ఇలాంటి ఫిర్యాదులు రాకూడదని నాణ్యమైన విద్యుత్తును అందించాలని శ్యాంసుందర్ రెడ్డిని ఎమ్మెల్యే శంకర్ ఆదేశించారు. స్థానిక నేతలు కూడా ఈ వేసవిలో విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని అన్ని రంగాలకు విద్యుత్ సరఫరా నాణ్యతగా సరఫరా చేయాలని సూచించారు. వేసవిలో ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. వేసవి వినియోగం ఒక్కసారిగా పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే ఆయా ట్రాన్స్‌ఫారాల వద్దకు అప్పటికప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు తరలించి విద్యుత్ సరఫరా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యుత్ నియంత్రికల సామర్థ్యం పెంచడంతో పాటు ఇప్పటికే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లకు మరమ్మతులు చేపడుతున్నారనీ వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న లైన్లలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు చేశామని.. లో వోల్టేజీ సమస్యను పూర్తిగా అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు ఎమ్మెల్యేకు తెలిపారు.

# కాంగ్రెస్‌ను ముట్టుకుంటే మాడి మసైపోతారు

## మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

## ఎల్కగూడెం సర్పంచిపై జరిగిన దాడి ముక్తకంఠంతో ఖండించిన కాంగ్రెస్ పార్టీ శ్రేనులు

## చౌదరి గూడెంలో బందెయ్య పై దాడికి నిరసనగా భారీ సభ



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** అహంకార రాజకీయాలను.. దౌర్జన్యాలు,దాడులు చేసే రాజకీయాలను.. పక్కన పెట్టకపోతే మాడి మసైపోతారని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి హెచ్చరించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరిగుడ మండల కేంద్రంలోని వివెన్ గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు ఆధ్వర్యంలో ఎలికగూడెం సర్పంచ్ బందయ్య పై జరిగిన దాడికి నిరసనగా సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ... ఒక కాకికి ఏమన్నా జరిగితే చుట్టూ వందలాదిగా కాకులు చేరి రక్షించుకునే ప్రయత్నం చేస్తాయి.. అదే సంస్కృతి అదే ప్రేమ కాంగ్రెస్ పార్టీలో సైతం ఉంటుందని కార్యకర్తకు ఏ ఆపద వచ్చిన పైనున్న మేమందరం అండగా నిలబడతామని చెప్పడానికే ఈ సభకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచనతో హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమాన్ని కోరి ఎన్నో రకాల సంక్షేమ పథకాలు తీసుకువచ్చి గ్రామ గ్రామాన మా సర్పంచ్ ఆధ్వర్యంలో అందిస్తుంటే గతంలో పనిచేసిన వారు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేసి అభివృద్ధి చేస్తుంటే కుట్రపూర్తంగా జీర్ణించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్పంచిగా గెలుపొందిన చాకలి బందేయ్య ఇటీవల కాలంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో దాదాపు 40 లక్షల రూపాయల అభివృద్ధి పనులు గ్రామంలో చేపట్టారని అన్నారు. కుట్రపూరిత రాజకీయాలు మీలాగా చేయాలంటే గెలిచిన రెండున్నర సంవత్సరాలలో ఏనాడో చేసే వారమని కానీ సమన్వయంతో ముందుకు సాగుదామని మీలాంటి రాజకీయాలకు స్వస్తి పలకడానికి మేమందరము కంకణం గట్టుకుని అభివృద్ధి అభిమానంగా పనిచేస్తున్నామని అన్నారు. 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల షాద్నగర్ నుంచి పరిగి వరకు నాలుగు లైన్ల రోడ్డు.. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు అందించే క్రమంలో మేము మీలాంటి చీడపురుగులను పట్టించుకోలేదని ఇప్పుడు మా కార్యకర్తకు ఏ ఆపద వచ్చిన అండగా నిలబడడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఇదివరకు మీ బుద్ధి మార్చుకుంటారేమో అని ఎదురు చూశాను కానీ మీరు అదే ధోరణిని కొనసాగించినట్లయితే ఇప్పటికైనా మీ బుద్ధి మార్చుకొని అభివృద్ధికి సహకరించాలని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలువురు మాట్లాడుతూ చాకలి బందెయ్య పై జరిగిన దాడిలో ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా కఠిన శిక్ష అమలు చేసే విధంగా పోలీస్ శాఖ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశ్వం, రఘు, బాబర్ ఖాన్, కొమ్ము కృష్ణ, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆంజనేయులు, వెంకట నరసింహారెడ్డి, సర్పంచులు శ్వేతా చంద్రబాబు గౌడ్, అరుణ, సనా, నీలయ్య, రామచంద్రయ్య, కుమార్, చందు నాయక్ ఆయా గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

# స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**మీడియా ప్రతినిధులందరూ స్వీయ గణన చేసి జిల్లా ప్రజలకు ఆదర్శంగా నిలవాలి**

**రేషన్ కార్డులు, లబ్ధిదారుల ఎంపికకు జనగణనతో సంబంధం లేదు**

**ఏప్రిల్ 26 నుండి నుంచి వెబ్సైట్లో ఇంటి సభ్యుల స్వీగణనకు అవకాశం**

**స్వీయ జనగణన కు మే 10 తుది గడువు**

**నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** స్వీయ గణన పై ప్రత్యేక మీడియా సమావేశాన్ని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సుజాత లతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ప్రెస్ మీట్ లో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలోని 20 మండలాలు 460 గ్రామాల్లో నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 86 వార్డుల్లో జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వెల్లడించారు. 2011 సంవత్సరం తర్వాత 2021లో నిర్వహించాల్సిన జనాభా గణన కరోనా కారణంగా నిలిచిపోయిందని, ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సెన్సస్-2027ను ప్రారంభించాయని తెలిపారు. మొదటిసారిగా జనాభా గణన డిజిటల్ విధానంలో నిర్వహించబడుతోందని చెప్పారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరుగుతున్న మొదటి దశ స్వీయ గణన ప్రక్రియలో ప్రజలు 100 శాతం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు సెన్సస్ పోర్టల్ లో కంప్యూటర్, మొబైల్,టాబ్ ద్వారా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ స్వీయ గణన లో పాల్గొని, తప్పులేకుండా వివరాలను నమోదు చేయాలని,జిల్లాలో 2500 సిబ్బంది జనగణనకు పని చేస్తున్నట్లు తెలిపారు . జన గణనలో ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు.

ప్రజలు తమ ఇంటి సభ్యుల సమాచారాన్ని జనగణన వెబ్సైట్లో నమోదు చేసుకుంటే రిఫరెన్స్ ఐడీ నంబరు వస్తుంది. ఇంటికి వచ్చే జనగణన అధికారికి ఆ నంబరు ఇస్తే.. స్వీయ గణనలో ఇచ్చిన వివరాలను పరిశీలించి తుది ఆమోదం తెలుపుతారు. స్వీయ గణన చేసుకోకుంటే జనగణన అధికారి ఇంటికి వచ్చినప్పుడు నమోదు చేస్తారు' అని తెలిపారు. ఏదైనా తప్పులు నమోదు చేసుకుంటే అధికారి సరి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్కార్డులు, ఓటరు గుర్తింపు కార్డులకు జనగణనతో సంబంధం లేదు. ఇప్పుడు ఎక్కడ ఉంటున్నారన్నదే ముఖ్యం. సర్వేలో నమోదయ్యే వివరాలు జనగణన సంస్థ వద్దే ఉంటాయి. బయటకు పొక్కవు. కుటుంబ వివరాలను సబ్మిట్ చేశాక.. ఏ అధికారీ ఆ వివరాలను మళ్లీ చూడలేరు. ప్రభుత్వాలు, మంత్రిత్వశాఖలకు కూడా అవి వెళ్లవు. ప్రాంతాల వారీగా జనాభా, అందులో సొంత ఇల్లు ఉన్న వారు, లేని వారు, మరుగుదొడ్లు ఉన్న వారు, లేని వారు.. ఇలాంటి గణాంకాలు మాత్రమే ప్రభుత్వాలకు చేరుతాయని కలెక్టర్ హామీ ఇచ్చారు. అందువల్ల ప్రజలు సరైన సమాచారాన్ని ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా మీడియా సహాయ సహకారాలు అవసరమని కలెక్టర్ అన్నారు.

జనగణనలో 33 ప్రశ్నలుంటాయి. స్వీయ గణనలో 27 ప్రశ్నలకు జవాబులు నమోదు చేయవచ్చు. మిగిలిన 6 ప్రశ్నలకు.. సమాధానాలను ఇంటికి వచ్చే జనగణన అధికారి నమోదు చేస్తారు. ఎన్ని ఆస్తులున్నాయి, ఎక్కడెక్కడున్నాయనే ప్రశ్నలు ఉండవు. ఇంటి నంబర్లు, ఆధార్ కార్డు వివరాల ప్రస్తావన ఉండదు. ఇల్లు, సౌకర్యా కులం వివరాలను మాత్రమే తెలపాలి. మొదటి దశలో కేవలం ఎస్సీ, ఎస్టీ కులాల నమోదు ఉంటుంది. ఆ రెండు కేటగిరీల్లో లేని వారిని ఇతరులుగా పరిగణిస్తారు. 'ఇతరుల' కులాన్ని రెండో దశ జనగణనలో నమోదు చేస్తారు. జనగణన అధికారులు ఇంటికి వచ్చి అడిగే సాధారణ ప్రశ్నలకూ సమాధానమివ్వకపోతే.. చట్ట ప్రకారం జరిమానా విధింపు, అలాంటి వారిపై చర్యలుతీసుకుంటానని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో ఈ జనాభా గణన కార్యక్రమం నిర్వహణ కోసం సిబ్బందిని నియమించడం జరిగిందని వారికి రెండు దఫాలుగా శిక్షణ పూర్తి చేయడం జరిగిందనీ, ఇప్పటికే ప్రింటర్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా తదితర సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడం జరుగుతుందని, మరింత ప్రచారం నిర్వహించి ఈ జనాభా గణన కార్యక్రమాన్ని చేయడం కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కైవసం చేసుకున్న కరాటే మాస్టర్ జి. గీతాదేవి

**20 నిమిషాల్లో 40 సార్లు కరాటే కట ప్రదర్శనతో అరుదైన ఘనత**

**పట్టుదలతో ప్రపంచ వేదికపై మెరిసిన స్థానిక మహిళ**



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ జి. గీతాదేవి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించారు. ఏప్రిల్ 26న హైదరాబాద్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కరాటే కట ప్రోగ్రామ్లో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది పాల్గొన్న నేపథ్యంలో, జి. గీతాదేవి కేవలం 20 నిమిషాల్లో 40 సార్లు కరాటే కట ప్రదర్శన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించి గిన్నిస్ బుక్లో తన పేరును నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ జి. గీతాదేవి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి కరాటేపై ఆసక్తి ఉండటంతో నిరంతరం సాధన చేస్తూ ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, గురువుల మార్గదర్శకత ఉంటే ఎవరైనా గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు. ఈ గిన్నిస్ రికార్డ్ సాధించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ స్థాయి రికార్డులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘనత సాధించడం పట్ల స్థానిక ప్రజలు, శిష్యులు హర్షం వ్యక్తం చేశారు.

# మైనార్టీ విద్యార్థులు గురుకుల పాఠశాల/ కళాశాలని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎండీ ముజాహిద్**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లాలోని మైనార్టీ విద్యార్థులు గురుకుల పాఠశాల/ కళాశాలని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎండీ ముజాహిద్ పిలుపునిచ్చారు. నిన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిబడి బాట ర్యాలీస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో కొనసాగుతున్న వెల్ఫేర్ వీక్ సందర్భంగా ఆదివారం నాడు ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్లో ఘనంగా బడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం డీ ముజాహిద్ మాట్లాడుతూ మన అంటే గురుకుల పాఠశాలలో కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందిస్తున్నామని మైనార్టీ వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2026-27 విద్యా సంవత్సరానికి మైనారిటీ విద్యా సంస్థలలో 5వ తరగతి నుండి ఇంటర్ వరకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల అభివృద్ధి కోసం అందిస్తున్న ఉచిత నాణ్యమైన విద్య వసతి భోజనం పాఠ్యపుస్తకాలు ఇతర సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో మైనారిటీ బాల బాలికల కోసం 5 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రత్యేక విద్యాసంస్థలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కళాశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థినులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సేవలో స్నేహ సొసైటీకి మరో మైలురాయి..

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ-కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో 34వ సాధారణ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎం. మహిపాల్, ఉపాధ్యక్షురాలు డాక్టర్ సవితారాణి, కార్యదర్శి ఎస్. సిద్దయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతూ అధ్యక్షులు డాక్టర్ మహిపాల్, సమాజ హిత కార్యక్రమాల్లో భాగంగా దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి సిద్దయ్య సేవలను కొనియాడారు. ప్రతి సంవత్సరం నూతన కార్యక్రమాలతో ముందుకు రావడం అభినందనీయమన్నారు.

కార్యదర్శి సిద్దయ్య సొసైటీ ప్రారంభం నుండి చేపట్టిన సేవా కార్యక్రమాలు, ఎదుర్కొన్న సవాళ్లు, ప్రభుత్వాల సహకారం గురించి వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన





ఆదాయం, ఖర్చుల వివరాలను వెల్లడించారు.

ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ కలెక్టర్ల ప్రోత్సాహంతో దివ్యాంగుల కోసం నూతన పాఠశాల భవనం ప్రారంభించడం గొప్ప విజయమని తెలిపారు.

ఈ సందర్భంగా సిబ్బంది సంక్షేమం కోసం కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం విశేషం. తక్కువ ధరలకు సరుకులు అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.

ఉపాధ్యక్షురాలు డాక్టర్ సవితారాణి దివ్యాంగుల సంక్షేమానికి రూ.1 లక్ష విరాళం అందజేయగా, రమణారెడ్డి ప్రతి సంవత్సరం రూ.25 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. పాఠశాల పూర్వ విద్యార్థిని రజిని రూ.50 వేల విరాళం అందించడం ప్రశంసనీయమన్నారు.

సఖి సెంటర్, టీఐ ప్రాజెక్టుల ద్వారా మహిళలు, ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్ల ఆరోగ్య సంక్షేమానికి సేవలు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. కమిటీ సభ్యులు, టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలోని గోకారం, జాలు కాలువ, నెమలి కాలువ వెలువర్తి గ్రామాల్లో సోమవారం రోజున ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య బీమా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర రూ. 2,389 అందజేస్తామని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పాశం సత్తిరెడ్డి, సర్పంచ్ లు నూతి ఇందిర రమేష్,మద్దెల మంజుల సందీప్, బందెల సునీత యాదయ్య, చెముడాల అనిత నర్సింగ్ యాదవ్, ఏపిఎం అంజయ్య, సిసి రవీందర్, సంఘ బంధం అధ్యక్షురాలు చెరుకు తిరుపతమ్మ కొమ్ము ప్రేమలత, మేడగోని మారమ్మ కొమ్ములింగమ్మ, మామిడి సంతోష, ఫాతిమా చంద్రకళ లింగమ్మ చంద్రమ్మ, మారబోయిన అంజమ్మ ఇక్కుర్తి ఎల్లమ్మ రూప చిత్రగుంట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటాం

**ప్రతిపక్ష పార్టీలవి చిల్లర రాజకీయాలు**

**వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**



**కాజిపేట్, అక్షిత న్యూస్ :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై,మీడియాతో మాట్లాడిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి . ఈ సమావేశంలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ రాజకీయంగా ప్రశ్నించడం సహజమని, కానీ శవ రాజకీయం చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పట్ల తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని పేర్కొన్నారు. ఇటీవల మరణించిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న నాయకులు చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. బీజేపీ నేతలు, ముఖ్యంగా బండి సంజయ్, ఆ కుటుంబానికి కనీస సహాయం కూడా చేయలేదని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఎలాంటి లాభం చేకూరలేదని అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కేవలం 30 రోజులు కూడా ప్రభుత్వం నిలబడలేదని విమర్శిస్తూ, తమ ప్రభుత్వం మాత్రం గంటల వ్యవధిలోనే ఆర్టీసీ కార్మికులకు అండగా నిలిచిందని తెలిపారు. చర్చల సమయంలో కూడా ప్రత్యర్థి పార్టీల రాజకీయ దురుద్దేశం బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆర్టీసీ సమ్మెపై మాట్లాడితే ప్రజలు అంగీకరించరని, గతంలో వారి పాలనలో ఆర్టీసీ ఆస్తులు అమ్ముకున్నారని గుర్తుచేశారు. వరంగల్ జిల్లా ఆర్టీసీ కార్మికుల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**నిరంతర పర్యవేక్షణ అవసరం**

**టోకెన్ పద్ధతిని పాటించాలి**

**కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి..**

**వేసవి జాగ్రత్త లు తీసుకోండి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





**జనగామ అక్షిత బ్యూరో:** జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ టోకెన్ పద్ధతి ప్రకారం గా జరగాలని.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులను లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి ఆదేశించారు

పెంబర్తి లో ఏర్పాటు చేసిన ఐకేపీ, ప్రాథమిక వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీ కి సంబందించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం లికలెక్టర్లి ఆకస్మికం గా సందర్శించారు ఈ



సందర్బంగా లికలెక్టర్లి ...... ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు

ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫిగా సాగేందుకు...మూడు దశల్లో టోకెన్ పద్ధతి ని పెట్టడం జరిగిందని.. దీనిని ఆయా శాఖల అధికారులు తూ. చ తప్పకుండ పాటించాలని తద్వారా.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా... తేమ శాతం వచ్చిన ధాన్యం వేగం గా కొనుగోలు అవ్వడం జరుగుతుందన్నారు

కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం బస్తాలను తరలించాలన్నారు రవాణా పరంగా కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా తగు లారీలను నిర్వాహకులు కేంద్రాలకు సరైన సమయం లో వచ్చేలా పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ సూచించారు వేసవి ఎండల నేపథ్యంలో.. రైతులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని.... ఇచ్చిన టోకెన్ ల ఆధారంగా కేంద్రాలకు రావాలన్నారు

అలాగే కేంద్రాలలో తాగు నీరు, నీడ తదితర మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## విలీన గ్రామాల డివిజన్ల అభివృద్దే మా పాలకవర్గం లక్ష్యం

**మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** విలీన గ్రామాల డివిజన్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తమ పాలకవర్గం పని చేస్తుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా సోమవారం 23 వ డివిజన్ లో మేయర్ పర్యటించారు.

నగరపాలక సంస్థకు చెందిన 49.90 లక్షల సాధారణ నిధులతో సీతారాంపూర్ ప్రాంతంలోని పలు కాలనీల్లో 300 మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం పనులకు స్థానిక కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ తో కలిసి భూమీ పూజ చేసి పనులు ప్రారంబించారు. చేపట్టిన పనుల వేగవంతం, నాణ్యత ప్రమాణాల పై ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగరాభివృద్ధిలో భాగంగా ప్రతి డివిజన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ముఖ్యంగా సీతారాంపూర్ తో పాటు విలీన గ్రామల డివిజన్ల లో సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. గతంలో విలీనం చెందిన గ్రామాల డివిజన్ల తో పాటు ఇటీవల నగరపాలక సంస్థ లో కలిసిన గ్రామాల డివిజన్ల కు కూడ నిధులను కేటాయించి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. చేపట్టే పనుల్లో నాణ్యత తగ్గకూడదని, ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారమే నిర్మాణాలు జరగాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్ణీత కాలవ్యవధిలోనే రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. క్షేత్ర స్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గతంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారం తో కేంద్ర ప్రభుత్వం నుండి అమృత్ 2.0 పథకం ద్వారా 147 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందని సంబంధించిన నిధులతో విలీన గ్రామాల డివిజన్లలో మంచి నీటి సరఫరా పైపులైన్ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. విలీన గ్రామాల డివిజన్ల కు త్రాగు నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించడం పై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఓంటెల సత్యనారాయణ, భారీ అపర్ణ జితేందర్, ఇంజనీరింగ్ అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వరంగల్ కేంద్ర కారాగారములో నూతన పరిపాలన భవనం ప్రారంభం





**వరంగల్, అక్షిత బ్యూరో:** సోమవారం, వరంగల్ కేంద్ర కారాగారం నిర్మించే నిమిత్తం, ప్రభుత్వం వారు కేటాయించిన 101 ఏకరాల స్థలంలో నూతనంగా నిర్మించిన పరిపాలన భవనం జైల శాఖ డైరెక్టర్ జనరల్ ముఖ్య అతిథిగా డా. సౌమ్య మిశ్రా ప్రారంభించారు. ఈ సంధర్భముగా మాట్లాడుతూ, కారాగార పరిపాలనను అనుకూలంగా నిర్వహించేందుకు జైళ్ళశాఖ ఏర్పాటు చేసిన పి.డి.ఎఫ్. వనరులతో ఈభవనం నిర్మించబడిందని తెలిపారు. అంతేకాక జైలు నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు సమీకరించుటకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ నూతన భవనంలో పర్యవేక్షణాధికారి, ఉప పర్యవేక్షణాధికారి, జైలర్ పరిపాలన సిబ్బంది గదులు, సమావేశ మందిరం భోజనవసతికి నదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయనీ ఈభవనం నిర్మాణం ద్వారా ప్రస్తుత ఖైదీల నిర్వహణ, పరిపాలన పనులకు అనూకూలంగా ఉంటుందని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమానికి వరంగల్ రేంజ్ డిఐజి యం. సంపత్, వరంగల్ పర్యవేక్షణ అధికారి టి. కళాసాగర్, ఉప పర్యవేక్షణాధికారులు పి. వెంకటేశ్వర స్వామి, యం. జ్యోతి, జైలర్ కె. పూర్ణ చందర్, డిప్యూటి జైలర్లు, కారాగార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.